


# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

మంగళవారం | 25 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 6


# కేసీఆర్‌వి ఉత్త మాటలే

- వాగ్ధానాలు చేయడం.. దాటవేయడమే ఆయన పని..
- వారం రోజుల్లో ఇస్తానన్న నష్టపరిహారం మాటేమైంది..?
- ఎనిమిదేళ్లలో నష్టపోయిన ఏ ఒక్క రైతునైనా ఆదుకున్నారా..?
- కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో జాప్యం కారణంగా మరింత నష్టం
- ఫసల్ బీమా పరిహారం అందిస్తే రైతులకు ఈ దుస్థితి ఉండేది కాదు..
- కేంద్రం అందించిన రూ.3వేల కోట్ల నిధులు ఏమయ్యాయి..?
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్
- నష్టపోయిన రైతులను ఓదార్చిన బండి



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (మనం న్యూస్)ః '' రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌వి ఉత్త మాటలే.. వాగ్ధానాలు చేయడం.. దాటవేయడం ఆయనకు అలవాటుగా మారింది.. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆయన చేసే పనే అది.. గత మాసంలో వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు వారం రోజుల్లో నష్టపరిహారం అందిస్తానని చెప్పిన కెసిఆర్, ఇప్పటి వరకు ఎందుకు అందించలేదు..? అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు... ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అకాల వర్షాలు తుడిచిపెడితే.. అన్నదాతల కంట్లో రక్తం కారుతోంది.. రైతుల దుస్థితి కూడా కెసిఆర్‌కు, బిఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా..? వర్షాల వల్ల ధాన్యం నాశనమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం.. సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ఇంత నష్టం జరిగి ఉండేది కాదు... కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫసల్ బీమా పరిహారం అందిస్తే, బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చిన నష్టమేంటి..? ఆ పథకాన్ని రాష్ట్రంలో వర్తింపజేస్తే అన్నదాతలకు ఇంత దుస్థితి దాపురించకపోయేది..'' అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ లతో కలిసి సోమవారం కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాల్లోని ఫకీర్ పేట, చామనపల్లి, వెదురుగట్ట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నష్టపోయిన పంటలను పరిశీలించి, రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా వర్షం వల్ల పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిన పంటల తీరును వివరిస్తూ భోరున విలపించారు. అనంతరం సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతోందని, వారి శ్రేయస్సు కోసమే ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలు, రైతుల పరిస్థితి ఎలా ఉన్నా వారికి పట్టడం లేదని విమర్శించారు. కల్లబొల్లి కబుర్లతో, ఆచరణ లేని వాగ్ధానాలతో కాలం వెళ్లబుచ్చుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి నష్టపోయిన ఏ ఒక్క రైతునైనా ఆదుకున్నారా..? అని ప్రశ్నించారు. రైతుల శ్రేయస్సు కోసం పాటుపడుతున్నామని ప్రకటించుకునే బిఆర్ఎస్ నేతలు రైతుల కోసం చేసిందేమిటో ప్రకటించాలన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలను తెరవకపోవడంతో అనేక మంది రైతులు కోతలను నిలిపివేశారని, దీని వల్ల పంట నష్టం అధికంగా జరిగిందని, అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టానికి పూర్తి బాధ్యత కెసిఆర్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రకృతి విపత్తుల కింద తెలంగాణకు కేంద్రం కేటాయించిన 3 వేల కోట్ల రూపాయల నిధులు ఏమయ్యాయి..? దేనికి ఖర్చు చేశారో వివరాలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. గత నెలలో జిల్లాలోని రామడుగు మిగతా 2లో..

## భారీ వర్షంతో తడిసిముద్దయిన ధాన్యం




## ప్రజావాణి దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

కరీంనగర్‌బ్యూరో ,ఏప్రిల్ 24( మనంన్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులపై సత్వరం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 176 ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుండి వ్యయప్రయాసలకోర్చి వారి సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవడానికి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ ొచ్చే దరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యను గురించి తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా మొత్తం 176 దరఖాస్తులను స్వీకరించగా అందులో మున్సిపల్ కార్పోరేషన్ కు 20, కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి 20, కరీంనగర్ రూరల్ తహసీల్దార్



కార్యాలయానికి 17 ఫిర్యాదులురాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 119 ఫిర్యాదులను స్వీకరించామని తెలిపారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్, శిక్షణ సంయుక్త కలెక్టర్లు నవీన్ నికోలస్, లెనిన్ వత్సల్ టోప్పో, జట్పి సిఈఓ ప్రియాంక, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపిపి శ్రీలత



కొత్తపల్లి, ఏప్రిల్ 24 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్ ,ఎలగందల్. నాగుల మల్యాల, ఖాజీపూర్, బద్దిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ సోమవాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రైతును రాజు చేయాలన్న ఉద్దేశంతో ధాన్యానికి మద్దతు ధర చెల్లించి కొంటున్నారన్నారు. రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రయోజనం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు పిట్టల కరుణా రవీందర్, ఏఎంసి చైర్మన్ రెడ్డవేణి మధు, ఫ్యాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఫక్రుద్దీన్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సర్పంచులు జింక సంపత్, ఎల్దండి  షర్మిల ప్రకాష్, నాయని ప్రసాద్, ఇల్లందుల రాజమ్మ, రాచమల్ల మధు, ఎంపీటీసీ కొమ్ము హేమలత, రవికిరణ్, కో ఆప్షన్ సభ్యులు షరీఫ్, ఏఎంసి వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏవో రంజిత్, ఉప సర్పంచులు మునీందర్, అనిల్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌వి ఉత్త మాటలే

మొదటి పేజీ తరువాయి..

మండలానికి వచ్చిన సిఎం నష్టపోయిన ప్రతి ఎకరాకు 10 వేల పరిహారం అందిస్తానని చెప్పి, ఇంత వరకు అందించిన పాపాన పోలేదన్నారు. అధికారిక లెక్కల ప్రకారమే గత నెలలో 23 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని నివేదిక ఇవ్వగా, రాష్ట్రవ్యాప్తంగా 288 కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారని, కానీ ఇప్పటి వరకు నయాపైసా రైతులకు సాయం అందించలేదన్నారు. ఈసారి కూడా రైతులు వడగండ్ల వానకు నష్టపోయారని, 24 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని తెలిపారు. గతంలో జరిగిన పంట నష్టానికే సాయం అందించలేదు, ఇప్పుడు రైతులను ఎలా ఆదుకుంటారని సంజయ్ ప్రశ్నించారు. సిఎం కెసిఆర్, ఆయన మంత్రి వర్గం చెబుతున్న మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, రైతులకు పూర్తిగా బిఆర్ఎస్ పాలనపై నమ్మకం పోయిందన్నారు. సిఎం కొడుకు, బిడ్డల దందాలకిచ్చే చెక్కులు చెల్లుతున్నాయి గానీ, రైతులకు అందించే చెక్కులు మాత్రం చెల్లడం లేదని ఎద్దేవా చేశారు. రైతులకు రుణమాఫీ లేదు, కొత్త





రుణాల జాడలేదు, ఉచితంగా యూరియాను అందిస్తానని కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు అమలు కావడం లేదన్నారు. బిజెపిని ఓడించడానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్న కెసిఆర్‌కు, రైతులకు నష్టపరిహారం అందించేందుకు చేతులు రావడం లేదా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని రైతులెవరూ నిరాశపడవద్దని, అన్నదాతలందరికీ న్యాయం జరిగే వరకు బిజెపి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. నష్టపోయిన పంటలకు తక్షణమే పరిహారం ప్రకటించని పక్షంలో బిజెపి తరపున పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామన్నారు.

# యువత భవిష్యత్ కోసమే - మా ఆలోచన

- అన్నం పెట్టే అవకాశం రావడం మా అదృష్టం
- పట్టుదలతో చదవి ప్రయోజకులు కావాలి
- టిఎస్‌పిఎస్ ఉద్యోగాల్లో యువత అగ్రస్థానంలో నిలువాలి
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్



మంథని,ఏప్రిల్ 24 మనం న్యూస్ ః మంథని నియోజకవర్గంలోని పేద విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అధ్యర్థుల భవిష్యత్ కోసమే తమ ఆలోచన అని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పుట్ట లింగమ్మ ఆధ్వర్యంలో వసతి,భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని గ్రంథాలయ సమీపంలో అద్దె ఇంటిలో సోమవారం అభ్యర్థులకు భోజనాలను ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్,గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం టిఎస్‌పిఎస్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయాల్లో అన్ని వసతులు కల్పించి వారికి మున్సిపాలిటీల ద్వారా భోజన వసతి కల్పించాలని మంత్రి కేసీఆర్ ఆదేశాల జారీ చేయగా మంథని మున్సిపల్‌లో ఆర్థిక పరిస్థితులు బాగలేకపోవ డంతో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు తనను ఆశ్రయించి భోజనవసతి కల్పించమని కోరినట్లు పుట్ట మధు తెలిపారు. బీద కుటుంబంలో నుంచి వచ్చిన మాకు ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులకు,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అన్నం పెట్టే అవకాశం రావడం అదృష్టమన్నారు.ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుపేద కుటుంబాలకు చెందిన యువతకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా అద్దె ఇంటిలో కూలర్,కుర్చీల సౌకర్యం కల్పించామని అభ్యర్థులు పట్టుదలతో చదవుకుని ప్రయోజకులు కావాలన్నదే తమ ఆకాంక్ష అని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్వహించే టిఎస్‌పిఎస్ పోటీ పరీక్షలో ఉద్యోగాలు సాధించి అగ్రస్థానంలో నిలువాలని ఆయన  ఈ సందర్భంగా అభ్యర్థులకు పిలుపునిచ్చారు.పోటీ పరీక్షలు పూర్తయ్యే వరకు అభ్యర్థులకు రెండు పూటలా భోజనం అందిస్తామని ఎలాంటి ఆలోచనలు పెట్టుకోకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

### మనస్సున్న మా రాజు మధన్న

### - జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

ఎంతో పేదలకు సాయం అందిస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మనస్సున్న మా రాజు అని జిల్లా గ్రంథాలయ  సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ అన్నారు. ప్రభుత్వం టిపిఎస్‌పి ద్వారా నిర్వహించే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు భోజన వసతి కల్పించడం అభినందనీయమన్నారు. అనేక రోజులుగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకు గ్రంథాలయాల్లో పుస్తకాల సౌకర్యం కల్పించినా వారికి భోజన వసతి కల్పించాలని పుట్ట మధుకర్ - శైలజ దంపతులు ఆలోచన చేశారని ఆయన అన్నారు. సొంత ఖర్చులతో ఇంటిని అద్దెకు తీసుకుని అభ్యర్థులకు రెండు పూటలా భోజనవసతి కల్పిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల భవిష్యత్ గురించి ఆలోచన చేసి వారికి అండగా నిలిచిన పుట్ట దంపతులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్,తగరం శంకర్‌లాల్,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏగోలపు శంకర్,మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులకు దళిత బంధు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**



మెట్‌పల్లి ఏప్రిల్ 24( మనం న్యూస్) : ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ ఫలాలు దళిత బంధు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని సోమవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దాసం కిషన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులందరికీ దళిత బంధు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందించామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గొడిసెల రమేష్, తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు బలిజ సంతోష్, ప్రధాన కార్యదర్శి, పింజారి శివ, ఆర్గనైజింగ్ సెక్రటరీ తరి రాజశేఖర్,ఉపాధ్యక్షుడు బొల్లం రాజు, బోలుమల వినయ్, శోభన్, రమేష్ తదితరులున్నారు

# పార్లమెంటులో బిసి కుల జనగణన బిల్లు ప్రవేశపెట్టాలి

**కంచర్ల రవి గౌడ్**



సిరిసిల్ల ,ఏప్రిల్24 (మనం న్యూస్): పార్లమెంటులో బిసి కుల జనగణన బిల్లు ప్రవేశపెట్టాలని రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ భవనంలో విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ఇంచార్జ్ ఇల్లందుల ప్రకాష్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కంచర్ల రవి గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ కేంద్రం తో పాటు, రాష్ట్ర ప్రభుత్వం బిసి లపై చిన్న చూపు చూస్తుందని అన్నారు.బిసి కుల జనగణన ను వెంటనే రాష్ట్రంలో చేపట్టాలని అని డిమాండ్ చేశారు.బిసి బిడ్డ దేశ ప్రధాని గా వుండి కూడా బిసి కుల జనగణన చెయ్యకపోవడం బాధాకరమన్నారు. దేశ వ్యాప్తంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ న్యాయకత్వం లో బిసి కుల జనగణన కోసం అన్ని పార్టీలతో అన్ని రాష్టంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామనిహెచ్చరించారు.రాష్ట్రంలో అన్ని పార్టీ లను కలుపుకొని మరింత ఉధృతం చేస్తాం అని రానున్న రోజుల్లో బిసి ల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి కుల జనగణన కోసం అసెంబ్లీ లో తీర్మానం చెయ్యాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కుల జనగణన కోసం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టాలని ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బిసి విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ఇంచార్జీ ఇల్లందుల ప్రకాష్,బిసి హాస్టల్ ఇంచార్జీ నవీన్, పట్టణ అధ్యక్షులు రుద్రవేని సుజాత,నాయకులు తరుణ్, రాహుల్,పవన్, విజయ్,వినాయక్, కార్తీక్,మణికంఠ, మనోజ్,పానవ్, లోకేష్, సాయి ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గ సమావేశం వాయిదా

## ఎజెండా తీర్మానాలను పక్కనపెట్టి బహిష్కరించిన తీరు

హుజురాబాద్ ఏప్రిల్ 23,( మనం న్యూస్ ): హుజురాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గ కౌన్సిల్ సభ్యులు సోమవారం రోజు సర్వసభ్య సమావేశం హాజరై ఎజెండా తీర్మానాలను పక్కనపెట్టి బహిష్కరించారు .దాంతో సమావేశం వాయిదా పడింది, కౌన్సిల్ సభ్యులంతా కలిసి వాక్ అవుట్ చేసి బయటికి వచ్చారు, ఓ ప్రైవేట్ వ్యక్తి కి చెందిన నిర్మాణం లో ఉన్న బిల్డింగ్ కట్టడం విషయంలో బిల్డింగ్ యజమాని ఎటువంటి అనుమతులు లేకుండా కడుతున్నాడని సోషల్ మీడియాలో ఫేస్బుక్ ఫేక్ అకౌంటు ద్వారా పోస్ట్ రాగా దాన్ని ఫార్వర్డ్ చేసిన కౌన్సిలర్ వెన్నంపల్లి కిషన్ పై పోలీస్ స్టేషన్లో బిల్డింగ్ యజమాని ఫిర్యాదు చేశారని సదరు బిల్డింగ్ యజమాని కట్టడం విషయం పై అధికారులు వివరణ ఇవ్వాలని కౌన్సిల్ సభ్యులు కోరారు. అక్రమ బిల్డింగ్ నిర్మాణ కట్టడాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా వారికే మద్దతుగా అధికారులు ఉంటున్నారని కౌన్సిలర్లు విమర్శిస్తున్నారు. ఇదే విషయం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నాకు దిగుతామని కౌన్సిలర్లు తెలియజేయగా సదరు బిల్డింగ్ యజమాని కొందరు కౌన్సిలర్లకు ఫోన్లు చేసి విరమింప చేసినట్టు వినికిడి, కాగా అక్రమ కట్టడాలపై బిజెపి కౌన్సిలర్లు ఒకవైపు మరోవైపు కొందరు టిఆర్ఎస్ కౌన్సిలర్లు ఏకతాటిపై రాగా




ఇంకొందరు అధికార పార్టీ కౌన్సిలర్లు అధికార పక్షం లో ఉండి ప్రతికూల రాజకీయ నాయకుల లాగ చేయడం సరికాదని ధర్నా కార్యక్రమాన్ని విరమించుకున్నారు. సదరు అక్రమ కట్టడం బిల్డింగ్ యజమాని అధికార పార్టీ నాయకులతో కలిసి అంతర్గతంగా చర్చించుకుందాం అని తెలిపే సరికి విషయం సద్దు మనిగిందని పరోక్షంగా తెలియడం గమనార్హం.

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: టీడీపీ

కరీంనగర్, ఏప్రిల్24( మనంన్యూస్): కరీంనగర్ జిల్లాలో శనివారం రోజున సాయంత్రం కురిసిన వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసి పంట నష్టాలు అంచనాలు వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్ వంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో గత 15 రోజుల నుండి వరి ధాన్యం దిగుబడి వస్తున్నప్పటికీ ప్రభుత్వం,అధికార యంత్రాంగం కొనుగోలు సెంటర్లు ప్రారంభించకపోవడం, ప్రారంభించిన చోట కొనుగోళ్లు జరపకపోవడంతో అకాల వర్షాలకు రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని వారు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం తడిసి ముద్దయిందన్నారు. కరీంనగర్ రూరల్ ,చొప్పదండి, రామడుగు, వీణవంక, జమ్మికుంట, శంకరపట్నం, గంగాధర, సైదాపూర్, తదితర మండలాల్లో కురిసిన అకాల వర్షానికి కోతకొచ్చిన వరి పంట దెబ్బతినగా, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యంపై వడగళ్లతో పూర్తిగాతడిసిపోయిందని,మొక్కజొన్న పంటలు, మామిడి తోటలు ఈదురుగాలులకు నేలమట్టమయ్యాయని పేర్కొన్నారు.కొనుగోలు సెంటర్లలో టార్పాలిన్లు లేకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసి ముద్దయి రైతాంగానికి పెద్ద ఎత్తున నష్టం జరిగిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికార యంత్రాంగం స్పందించి కొనుగోలు సెంటర్లు వెంటనే ప్రారంభించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. మరిన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున సెంటర్లో రైతులకు సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు.మార్చిలో కురిసిన వర్షానికి జిల్లాలో పదివేల ఎకరాలకు పైగా పంట నష్టం జరుగగా నేటికీ రైతులకు నష్టపరిహారం అందకపోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటలను అంచనా వేసి ఎకరానికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలని, కాటా వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని శ్రీనివాస్ రెడ్డి,దామెర సత్యం డిమాండ్ చేశారు.

## పార్లమెంట్ క్రీడోత్సవాల్లో కేశవపట్నం క్రీడాకారుల ప్రతిభ

**ఎంపీ బండి సంజయ్ చేతుల మీదుగా బహుమతి పొందిన క్రీడాకారులు**



శంకరపట్నం, ఏప్రిల్ 24 (మనం న్యూస్)ః ఖేలో కరీంనగర్ జీతో కరీంనగర్ లో భాగంగా నిర్వహించిన పార్లమెంట్ క్రీడోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కబడ్డీ , ఖోఖో పోటీల్లో కేశవపట్నం క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా సోమవారం కరీంనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేశవపట్నం ఆదర్శ యూత్ క్రీడాకారులు ఎంపి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా బహుతమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాంతల రాజిరెడ్డి, ఆదర్శ యూత్ అధ్యక్షుడు అభిలాష్ బొంగొని ,క్రీడాకారులు చెరుకు శివమణి, సాయి, అరవింద్, సాయిప్రకాష్ , అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బాసటగా నిలిచిన స్నేహితులు



చిగురుమామిడి, ఏప్రిల్ 24 (మనం న్యూస్)ః ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చిననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు స్నేహితులు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శనిగరం ఆంజనేయులు(37) ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న 2000-2001 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన స్నేహితులు 20వేల రూపాయలను జమ చేసి వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లబత్తిని శ్రీనివాస్, పత్తేమ్ శ్రీనివాస్, గందే సంజీవ్,గంధం శ్రీనివాస్, చిట్టెంపల్లి మహేందర్, కుంట గోపాల్, మెడబోయిన సాంబరాజు, బెజ్జంకి సంపత్, వంతడుపుల శ్రీనివాస్, గైని శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, వనిత, కళ,రేణుక,సంధ్యారాణి, మమత తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



జమ్మికుంట, ఏప్రిల్ 24 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చల్లని మినరల్ వాటర్‌ను అందించే చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు రావికంటి నీలకంఠం ప్రధాన కార్యదర్శి అయితరమేష్, కోశాధికారి గుడివాడ సతీష్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు గంప సురేందర్, ప్రవీణ్, వాసవి క్లబ్ నాయకులు యంసాని రమేష్, రావికంటి రవీందర్, అయిత శ్రీనివాస్, ఆకినపల్లి మురళి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కెసిఆర్ ధ్యేయం

## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్, ఏప్రిల్ 24 (మనం న్యూస్)ః రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మానకొండూర్ మండలంలోని రంగపేట, పచ్చునూర్, దేవంపల్లి, లలితాపూర్ మద్ది కుంట, అన్నారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వారి గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్న ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. అకాల





వర్షాలకు రైతులు బాధ పడవద్దని రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ రామకృష్ణారావు, జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు కసిరెడ్డి లత –ప్రభాకర్ రెడ్డి, నల్ల గోవిందా రెడ్డి, సీఈవోలు మల్లికార్జున్, లక్ష్మారెడ్డి,మానకొండూర్ సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, ఉప సర్పంచ్ నెల్లి మురళి, మాజీ ఏఎంసీ చైర్మన్ మల్లగళ్ళ నగేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తూరు జగన్ గౌడ్, బొల్లం శ్రీనివాస్, నల్లగొండ తిరుపతి, మందల మల్లారెడ్డి, మందల రాజేందర్ రెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, బొట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



ఇల్లందకుంట, ఏప్రిల్ 24 (మనం న్యూస్)ః ఇల్లందకుంట మండలం సీతంపేట, గడ్డివానిపల్లి, టేకుర్తి గ్రామాల్లో నిర్వహిస్తోన్న కంటి వెలుగు శిబిరాలను హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ చందు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న ప్రజలకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకుని కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గడ్డివానిపల్లిలో 38, టేకుర్తిలో 43 మందికి ప్రిస్కిప్షన్ కంటి అద్దాలను పంపిణీ చేశారు. సీతంపేటలో 120 మందిని పరీక్షించగా 12 మందికి కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సజీదుస్సయిన్, ఆప్తల్మిక్ ఆఫీసర్స్ రఘోత్తంరెడ్డి, జలంధర్, కంటి వెలుగు క్యాంప్ ఇంచార్జ్ దివిజ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రవీంద్రనాథ్, కంటి వైద్య నిపుణులు రాజు, డీఈవో రవికిరణ్, ఏఎన్ఎంలు అరుణ, రాజశ్రీ, ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి, శ్రీలత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



తిమ్మాపూర్, ఏప్రిల్ 24 (మనం న్యూస్): నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు రావుల రమేష్ తెలిపారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల రమేష్, రాష్ట నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం లోని ప్రతి గ్రామంలోని గ్రామశాఖ అధ్యక్షుల ఆద్వ ర్యంలో కార్యకర్తలతో కలసి మంగళవారం ఉదయం 8 గంటలకు పార్టీ జెండా ఎగుర వేయాలని, అనంతరం అందరూ ఉదయం 10 గంటలకు మానకొండూరు లోని సుప్రీమ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే నియోజక వర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సారథ్యంలోనిర్వహించనున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు వెంటనే అందించాలి



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 24 (మనం న్యూస్): పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియను తక్షణమే పూర్తి చేసి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ఖీమ్యానాయక్ డిపిఆర్వో దశరథంను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని పలువురు జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో జరుగుతున్న జాప్యాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్తూ వినతి పత్రం సమర్పించారు. దీనికి స్పందించిన జెసి అక్రిడిటేషన్ కార్డుల జారీలో జరుగుతున్న జాప్యానికి వివరణ కోరగా, కమిటీ సభ్యులు సంతకాలు చేయడానికి నిరాకరిస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం ఖీమ్యానాయక్ మాట్లాడుతూ కమిటీ సభ్యులతో సంబంధం లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పోకల ఆంజనేయులు, కొల్లూరి శ్రీనివాస్, జుట్టు మల్లేశం, చీకటిమల్ల చంద్రశేఖర్, సాగర్ల నరేందర్, ఏనుగుల కృష్ణ, కరుణాకర్, చందనం ప్రవీణ్ లు పాల్గొన్నారు.



## హరిప్రసాద్ మరో అద్భుత సృష్టి

### సచిన్ దంపతుల చిత్రాలతో పట్టు వస్త్రం

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 24 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ మరో అద్భుత కళారూపాన్ని సృష్టించారు.ఎన్నో కళాఖండాలను రూపొందిస్తూ పలువురి మన్ననలు అందుకుంటోన్న ఆయన మరో కళా రూపంతో అబ్బురపరిచారు. భారత మాజీ క్రికెటర్ మాస్టర్ బ్లాస్టర్ సచిన్ జన్మదినం సందర్భంగా సచిన్ దంపతుల ఫొటోను పట్టువస్త్రంపై మగ్గం సహాయంతో నేసి సచిన్ మిత్రుడు, భారత మాజీ క్రికెటర్ చాముండేశ్వరి నాథ్‌కు అందించారు. ఈ కళా రూపాన్ని చాముండేశ్వరి నాథ్ ఆధ్వర్యంలో గోవా లో జరిగే సచిన్ జన్మదిన వేడుకల్లో పాల్గొని సచిన్ కు అందజేయనున్నారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ కళా రూపాన్ని తయారు చేయడానికి 20 రోజుల సమయం తీసుకున్నట్లు తెలిపారు. 47 ఇంచుల వెడల్పు 60 ఇంచుల పొడవు వెండి పట్టు దారాలతో రూపొందించినట్లు పేర్కొన్నారు. 290 గ్రాములు బరువున్న ఈ వస్త్రాన్ని 170 గ్రాముల వెండి పోగులు పట్టు దారంతో తయారు చేసినట్లు తెలిపారు.

# కంటి వెలుగు వైద్య శిబిరం ప్రారంభం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 24, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని స్థానిక 14వ వార్డులో కౌన్సిలర్ సభ్యులు అడ్డగట్ల మాధవి మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు వైద్య శిబిరంను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళప్రారంభించారు.ఈ సందర్భంగా జిందం కళ మాట్లాడుతూ ఇటు రాష్ట్రం అభివృద్ధికి అటు ప్రజల ఆరోగ్యంకి అధిక ప్రాధాన్యత ఇస్తూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నారని కొనియాడారు. కంటి వెలుగు శిబిరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయి సిబ్బంది నియమించి, ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అన్ని చర్యలు తీసుకున్నారని అన్నారు. అందులో భాగంగా సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలో అన్ని వార్డులలో ఈ కంటి వెలుగు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 18 సంవత్సరాల వయస్సు దాటిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి తగిన మందులు, కంటి అద్దాలు అందించేలా మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘ తరపున అన్ని ఏర్పాట్లు చేసామని అన్నారు. స్థానిక 14 వార్డులో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఏడు రోజులపాటు ఇట్టి కంటి వెలుగు శిబిరాన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడతాయని అన్నారు. ప్రజలందరూ ఇట్టి కంటి వెలుగు కార్యక్రమం ద్వారా వారి యొక్క కంటి సమస్యలను పరిష్కరించుకునేలా ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, బీఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు



అడ్డగట్ల మురళి, మున్సిపాల్ డీఈ ప్రసాద్, వైద్యశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మానసిక ఉల్లాసం చాలా అవసరం

## అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి

## అల్ఫోర్స్‌లోవేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



కరీంనగర్,ఏప్రిల్24 (మనంన్యూస్)విద్యార్థులకు మానసిక ఉల్లాసం చాలా అవసరమని తద్వారా వారికి ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిభిరం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథి గా హజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలపై ఆసక్తిని పెంపోందించటాని, పట్టు సాధించటానికై ఉల్లాసభరితమైన కార్యక్రమాలు తప్పనిసరిఅన్నారు.నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులందరు కూడా విధిగా వివిధ వ్యక్తిత్వ వికాస అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలనితెలిపారు. వేసవిలో విద్యార్థులకు సమయం సద్వినియోగపడేలా పలు వినోదాత్మక కార్యక్రమాలను మరియు విషయ పరిజ్ఞానం పెంపుదల లక్ష్యంగా ముందుకు కొనసాగించేటందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పలు అంశాలలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు.పాఠశాలలో విభిన్న రంగాలలోని నిపుణుల సమక్షంలో శిక్షణ శిబిరాన్ని పాఠశాలలో 21 రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 3 గంటలు అనగా ఉ8గం.ల నుండి ఉ11 గం.ల వరకు వివిధ అంశాలలో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 200 పైగా విద్యార్థులు నమోదు చేసుకున్నారని చెప్పారు.శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు స్విమ్మింగ్, హైండ్ రైటింగ్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, టెబుల్‌టెన్నిస్, గణితం, క్రికెట్ తదితర విభాగాలలో నిపుణులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులందరు వినియోగించుకొని శారీరకంగా మరియు మానసికంగా అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, అద్యాపకులు మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపీపీ



కొత్తపల్లి ,ఏప్రిల్ 24( మనం న్యూస్)కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్ ,ఎలగందల్ ,నాగుల మల్యాల ,ఖాజీపూర్ బద్దిపల్లి గ్రామాలలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ప్రారంభించారు .ఈ సందర్భంగా కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతును రాజు చేయాలన్న ఉద్దేశంతో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొంటున్నారని అన్నారు. రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో పథకాలు అందించి రైతుల క్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మంత్రి గంగుల కమలాకర్ తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా రైతుల కోసం పాటుపడుతున్నారని ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ తెలిపారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పిట్టల కరుణా రవీందర్, ఏ ఎం సి చైర్మన్ రెడ్డవేణి మధు ,ఫ్యాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి ,డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఫక్రుద్దీన్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సర్పంచులు జింక సంపత్, ఎల్లండి షర్మిల, ప్రకాష్ నాయని, ప్రసాద్ , ఇల్లందుల రాజమ్మ, రాచమల్ల మధు ,ఎంపీటీసీ కొమ్ము హేమలత, రవికిరణ్ కో ఆప్షన్ షరీఫ్, ఏఎంసి వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, ఎంపీ ఓ శ్రీనివాస్ , ఏవో రంజిత్, ఉప సర్పంచులు మునీందర్ అనిల్ మనోజ్ ,సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ప్రతినిధుల సమావేశాన్ని విజయవంతం చేయండి

### మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ



మంథని,ఏప్రిల్ 24 మనం న్యూస్ : మంథని నియోజకవర్గ భారతీయ రాష్ట్ర సమితి ప్రతినిధుల సమావేశాన్ని విజయవంతం చేయాలని మంథని మున్సిపల్ చైర పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సోమవారం రాజాగృహాలో మంథని మున్సిపల్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మంగళవారం ఎస్ఎల్‌బి గార్డెన్ లో జరిగే భారతీయ రాష్ట్ర సమితి ప్రతినిధుల సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు బాధ్యతగా వివిధ వార్డుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

### రైతు సంఘం నాయకులు రాములు



ఇల్లందకుంట,ఏప్రిల్24( మనం న్యూస్): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలనితెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాములు అన్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఇల్లందకుంట మండల కేంద్రంతో పాటు మల్యాల గ్రామంలో ఐకెపి సెంటర్లను ఎమ్మెల్సీ పాడికౌశిక్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించి నేటికీ ఆరు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు వరి ధాన్యం గింజ కొన్నది లేదని తెలిపారు. కొనుగోలు సెంటర్ల ద్వారా రబీ సీజన్లో జిల్లాలో వరి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వెంటనే మిల్లులు కేటాయించి ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోలు వెంటనే ప్రారంభించాలన్నారు. రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. కొనుగోలు సెంటర్ల దగ్గర రైతాంగానికి అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు సెంటర్లలో టెంట్లు, మంచినీటి సౌకర్యం గన్ని సంచులు, టార్పల్లిన్ కవర్లు, సుతిల్ దారం అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్. కొత్తూరి మల్లయ్య. రవీందర్. హరీష్. రైతులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జడ్పీ చైర్మన్



మంథని,ఏప్రిల్ 24 మనం న్యూస్ : మంథని మండలంలోని నాగరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గాజుల ప్రశాంత్ లను అలాగే కావటి మధునమ్మ,కొండవేన భూదేవి లు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను సోమవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు ,బిఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యకళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



కరీంనగర్,ఏప్రిల్24( మనంన్యూస్)జిల్లాలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్యకళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు.సోమవారం కొత్తపల్లి మండలంలోని వ్యవసాయ గోదాం లో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణా పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యకళాశాలలోని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేసేలా చూడాలని అన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేలా ప్రతి తరగతిగదిని తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కళాశాలలోని ప్రతివిభాగాన్ని పరిశీలించి గుత్తే దారులకు, అధికారులకు పలు సూచనలను జారిచేశారు. ఈ పర్యటనలో శిక్షణ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఆర్ అండ్ బి అధికారులు, గుత్తే దారులు పాల్గోన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగునీ సన్మానించిన సర్పంచ్ పల్లే ప్రతిమ



రామగిరి,ఏప్రిల్ 24 మనం న్యూస్ : మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగునీ సోమవారం రత్నాపూర్ గ్రామసర్పంచ్ పల్లే ప్రతిమ పీవీరావు సన్మానించారు.గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మార్కెట్ నూతన కమిటీ నియామకం తరువాత మొదటిసారిగా గ్రామానికి వచ్చిన చైర్మన్ దాసరి రాయలింగునీ,ఎంపీటీసీ ధర్మల రాజా,సంపత్‌తో కలిసి సర్పంచ్ పల్లే ప్రతిమ పీవీ రావు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## అంగన్వాడీ సెంటర్ లో పోషణ పక్వాడ్ కార్యక్రమం



రామగిరి,ఏప్రిల్ 24 మనం న్యూస్ : పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్‌లో టీచర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మిల్లెట్స్ వంటల పోటీలో పాల్గొన్న గాజుల సాయి కుమార్,సందిక,కోట రాజు శిరీష దంపతులకు రామగిరి వైస్ ఎంపీపీ శ్రీదేవి భాస్కర్ వారిని ప్రోత్సాహిస్తు గిఫ్టులు అందజేయడం జరిగింది. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్,జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధి కోసం కృషిచేస్తున్న తరుణంలో ప్రతి గ్రామ ప్రజలు అన్ని సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి, ఉపసర్పంచ్ రామోర శ్రీనివాస్,వార్డు మెంబర్ పేరు మండ్ల ప్రసాద్,టీచర్స్ పాల్గొన్నారు.

# దేశం గర్వించేలా సంక్షేమ పథకాలు అమలు

### - రైతు కుటుంబానికి రైతు బీమా భరోసా
### - మద్దతు ధర కల్పిస్తూ పంట సాగుకు పెట్టుబడి సాయం
### - జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్



మంథని,ఏప్రిల్ 24 మనం న్యూస్ : దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తూ పంటల సాగును ప్రోత్సహిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మంథని మండలంలోని కన్నాల గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఉమ్మడి రాష్ట్రంలో పరిపాలన అందించిన ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని,రైతులను పట్టించుకోలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ పరిపాలనలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆనాడు పంట సాగు విస్తీర్ణం కంటే ఈనాడు రెట్టింపు స్థాయి విస్తీర్ణంలో పంట సాగుచేస్తున్నారని పంట సాగుకు భరోసా కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఉచిత 24 గంటల కరెంటు,రైతు బీమా,పెట్టుబడి సాయం,ఎరువుల పంపిణీలాంటి పథకాలు అమలు చేస్తూ దేశంలోని రాష్ట్రాలన్ని తెలంగాణ వైపు చూసేలా చేశారన్నారు. రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా రైతు బీమా పథకం తీసుకువచ్చి రైతు కుటుంబాలకు భరోసా కల్పించారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. పండించిన పంటకు మద్దతు ధర చెల్లించడంతో పాటు పంట సాగు కోసం పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని ఆయన అన్నారు. రైతులు తమ పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతుంటే ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకువచ్చారని ఆయన అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను అమ్ముకోవాలని సూచించారు. కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిర్వాహకులు అన్ని వసతులు కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంతరెడ్డి,బిఆర్ఎస్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 24 (మనం న్యూస్): ప్రజావాణి కార్య క్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు, ఫిర్యాదులకు సంబంధిత అధికారులు స్పందించి, సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సోమ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరి యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారు లకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధి కారులపై ఉంటుందన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల ను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి, దరఖాస్తులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 28 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డిఓ పవన్ కుమార్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో తడిసిముద్దయిన ధాన్యం

శంకరపట్నం, ఏప్రిల్ 24 (మనం న్యూస్): శంకరపట్నం మండలంలో సోమవారం కురిసిన అకాల వర్షం అన్నదాతలను మరోసారి నష్టాల్లోకి నెట్టేసింది. ఆరుగాలం కష్టించి పండించి, విక్రయానికి ఉంచిన ధాన్యం మొత్తం వర్షపు నీటితో తడిసి ముద్దయింది. పంటలను కోసి కల్లాల్లో, కొనుగోలు కేంద్రాల్లో ఉంచిన ధాన్యాన్ని వర్షం పూర్తిగా నాశనం చేయడంతో రైతులు భోరున విలపిస్తున్నారు. అప్పులు చేసిన పంటలను వర్షార్పణమై నష్టాల పాలైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కార్మికుల హక్కులూ కాలరాస్తున్న సింగరేణి యాజమాన్యం

### సిఐటియు తుమ్మల రాజారెడ్డి



రామగిరి,ఏప్రిల్ 24 మనం న్యూస్ : సోమవారం ఏఎల్‌పిలో దొమ్మటి కొమురయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ లో ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ ఏపిఏలో సింగరేణిలో ఎక్కడలేని సమస్యలు ఇక్కడ ఉన్నాయని,ఇక్కడి కార్మికులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పనిచేస్తున్నారని,కనీస సదుపాయాలైన వసతులు కల్పించడం లేదన్నారు. బొగ్గు గని కార్మికులు ఎంతో శ్రమకోర్చి వేల కోట్ల టర్నోవర్ సాధిస్తూ జాతీయ-అంతర్జాతీయ అవార్డులు సాధిస్తుంటే కనీస మౌళిక వసతులు కల్పించాల్సిన యాజమాన్యం అదిచేయడం లేదని,వేజ్ బోర్డు సమస్య పరిష్కారం కొరకు సిఐటియు పోరాటం చేస్తున్న సంగతి కార్మికులకు తెలిసని,కేంద్ర ప్రభుత్వం అనేక కొర్రీలు పెడుతుంటే అన్ని సంఘాలు ఐక్యంగా ఉండి ముందుకు వెళ్ళడం జరుగుతుంది అన్నారు. నివాస ప్రాంతాలలో త్రాగు నీరును మురుగు నీరుగా అందిస్తున్నారని,డ్రైనేజీ,రోడ్డు సరిగా లేవని,సరియైన వైద్యం అందక,నాసిరాకమైన మందులు వాడటం వల్ల కలిగే నష్టాలు చాలా జరుగుతున్నా యని,ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. మనడబ్బు లతో మనకు సంబంధంలేని దూరప్రాంతాలలో వసతులు క ల్పిస్తున్నారన్నారు. మనకు మాత్రం కల్పించడం లేదని,సిఎం పిఎఫ్ వడ్డీ చెల్లింపులో జరిగిన అవకతకలను సరిచేసి అధికారులకు కార్మికులకు 220 కోట్ల రూపాయలు రాబ ట్టుటకు సిఐటియు సుదీర్ఘకాలం పోరాటం చేసి ఇప్పించడం జరిగిందన్నారు.త్రాగునీరు,డ్రైనేజీలు,రోడ్లు,నాణ్యమైన మం దుల కొరకు అలాగే సొంతింటి కళ సాకారం కావడానికి ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. వేజ్బోర్డులో అలవెన్స్‌లు,అన్ని రకాల డిమాండ్లు లాభసాటిగా ఉండునట్లు ఒప్పందం చేయడం జరుగుతుంది అన్నారు. సిఐటియును బలోపేతం చేయాలని కోరారు. తద్వారా సంస్థ పరిరక్షణ, ఉద్యోగ భద్రత,హక్కుల పరిరక్షణ జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, నాయకులు ఏం.వెంకటేశ్వర్లు,ఇ.కుమార్,ఏండి హామెద్ పాష,డి.రవికుమార్, పి.లక్ష్మయ్య, కె.వేణుగోపాల్, సంతోష్, ఏం.సదానందం,జె.రవి,సెరత్,సిహెచ్.ఎల్లయ్య, బాబు, రంజిత్, శివ, నరేందర్ ,ప్రశాంత్, టి.నరహరిరావు మనోహర్,జి.శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అంటేనే రైతు భరోసా

### మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు



రామగిరి,ఏప్రిల్ 24 మనం న్యూస్ : మండలంలో రత్నపూర్,కల్వచర్ల,లోంక కేశరం,ముత్యాల గ్రామాల్లో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు,ఎంపీపీ ఆరేళ్లి దేవక్క కొమురయ్య గౌడ్‌ల తో కలిసి స్థానిక సర్పంచ్ లు పల్లే ప్రతిమ పీవీరావు, గంట పద్మ వెంకట రమణారెడ్డి,ఎండి మంజూరు,రామగిరి లావణ్య నాగరాజుల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన రెండవ విడుత వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ-గ్రేడ్ ధాన్యం ధర రూ.2060,సీ-గ్రేడ్ రూ.2040 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో ద ళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గొట్టే స్వరూపా,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రాల లక్ష్మి మల్లు,వైస్ ఎంపీపీ కాపరాబోయిన శ్రీదేవి భాస్కర్,ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సైండ్ల సత్యనారాయణ,మైదం స్వప్న,సీసీ ఎలిశెట్టి ఇందిరా,బత్తుల శంకర్,సందవేన కుమార్,మడుసు నరసయ్య, కొవ్వూరి ఓదెలు,గూడెపు బాపు,అబ్బ చంద్రయ్య, మండల శంకర్,బాద్రపు రంగయ్య, కొండు అంజయ్య, కనవేన సదానందం, జక్కుల రాజయ్య, సందవేన బానయ్య, బర్ల శ్రీకాంత్, మెడగొండ కొమురయ్య, కొవ్వూరి లచ్చన్న,పానగంటి ప్రశాంత్,ఎదుల్ల సది, ఎరుకల బక్కయ్య, ఉడుత ఐలయ్య, ఎలుక కుమార్,ఉడుత అనిల్,దాసరి రవి,నగునూరి సతీష్, జక్కుల కొమురయ్య, మేకల రామ్మూర్తి,మేడగొండ రమేష్,గెల్లు రాజబాపు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల పోస్ట్ కార్డు ఉద్యమం




రామగిరి,ఏప్రిల్ 24 మనం న్యూస్ : సెంటినరీకాలనీలోని రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు సోమవారం పంచాయతీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర టీపీఎస్ఎఫ్ కమిటీ సూచనల అనుసారం కార్యచరణలో భాగంగా జేపీఎస్,ఓపీఎస్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆడ్రస్ చేస్తూ పోస్టు కార్డులు పంపారు. ప్రొబేషన్ పీరియడ్ తేది 12.04.2023 రోజు నాటికి పూర్తి అయినప్పటికి,ఇప్పటివరకు ప్రభుత్వము నుండి ఎటువంటి ప్రకటన రానందున,నాలుగు సంవత్సరాలు సర్వీసుతో రెగ్యులర్ చేయాలని,ఓపీ ఎస్ వ్యవస్థ ను రద్దు చేస్తూ,జేపీస్‌లుగా వెంటనే కన్వర్ట్ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పోస్ట్ కార్డ్ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు ఆకాష్(పన్నూర్),కరీమా బీ(బేగంపేట్), పురుషోత్తం (ముస్త్యాల),శ్రీనివాస్-ఆదివారంపేట),పెండ్లి రమ్య(రత్నాపూర్), అమల (లోంక కేశారం) ,హరి(జల్లారం),శ్యామ్ ప్రసాద్(నవాబ్ పెట్),రమ (వెంకట్రావుపల్లె),వనిత (రాజాపూర్), గొర్రె సంతోష్(నాగపెల్లి),పాల్గొన్నారు.